


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

శుక్రవారం 29 ఆగస్టు 2025 పేజీలు : 10





## పాఠశాలల బలోపేతానికి అధికారులు పర్యవేక్షణ చేయాలి



నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు పాఠశాలల పర్యవేక్షణను కొనసాగించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ విధానం, యుడైస్ నమోదు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్,ముఖ హాజరు, ఎఫ్. ఎల్.ఎన్, ఉన్నతి, ఉల్లాస్, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పాఠశాలలో విద్యార్థుల నమోదు, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాల పంపిణీ,ప్రీ ప్రైమరీ పాఠశాలల ప్రారంభంపై జిల్లా కలెక్టర్ డి.ఈ.ఓ రమేష్ కుమార్ తో కలిసి లు,క్లస్టర్ హెచ్ఎం లతో సమీక్షా నిర్వహించారు.

## ఇసుక కొరతను అధిగమించి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

ఇసుక కొరతను అధిగమించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వర్షాలు పడక ముందే ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉండేదని, కానీ ఇప్పుడు వర్షాలు కురుస్తుండటంతో నిర్మాణాలకు ఆటంకంగా మారుతుందన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణం ఇంకా బేస్ మెంట్ దశలోనే ఉండటం చూసి వెంటనే మిగతా నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారురాలికి సూచించారు.



## వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

రామగిరి – రఘుపతి పేట వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేసి,పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని,అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తెలకపల్లి మండల పరిధిలోని రామగిరి–రఘుపతిపేట రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీటిని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించి,ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీగా కురుస్తున్న వర్షాలకు కతెలకపల్లి మండలం రామగిరి,కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామాలకు వెళ్లే రోడ్డుపై వరద నీరు చేయడంతో ప్రజల రాకపోకలను పూర్తిగా నిరోధించి 24 గంటలు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు నేపథ్యంలో నిర్లక్ష్యం చూపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,వర్షాల కారణంగా నీట మునిగే ప్రదేశాలు, వంతెనలు, వాగులు, చెరువుల వంటి ప్రదేశాలను అధికారులు పరిశీలించాలని, నీటిమునిగే ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. మండల, గ్రామ స్థాయి అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే ప్రతి సమాచారం పై వెంటనే స్పందించాలని, సహాయక చర్యలకు తహసీల్దార్లు, ఎమర్జెన్సీ టీమ్ లను సిద్ధంగా ఉంచాలన్నారు. వాతావరణశాఖ ఇస్తున్న సమాచారం ప్రకారం ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకీర్ అలీ,ఎంపీడీవో శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.



# ఇసుక కొరతను అధిగమించి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

౦-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నర్వ ఆగస్టు 28 ప్రజాజ్యోతి ఇసుక కొరతను అధిగమించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వర్షాలు పడక ముందే ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉండేదని, కానీ ఇప్పుడు వర్షాలు కురుస్తుండటంతో నిర్మాణాలకు ఆటంకంగా మారుతుందన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణం ఇంకా బేస్ మెంట్ దశలోనే ఉండటం చూసి వెంటనే మిగతా నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారురాలికి సూచించారు. ఇసుక లేకవడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని, గ్రామంలో మిగతా ఇండ్ల నిర్మాణాలకు కూడా ఇదే సమస్య ఉందని లబ్ధిదారులు కలెక్టర్ కు తెలపగా. ఇసుక సమస్య ఎందుకు ఏర్పడిందని తహసిల్దార్ మల్లారెడ్డిని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మక్తల్, మాగనూరు ఇసుక రీచ్ ల నుంచి ఇసుక ను తరలించడం వీలు కావడం లేదని, రాంపూర్ గ్రామానికే కాకుండా మండలంలో మిగతా గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందని తహసిల్దార్ తెలిపారు. ఇండ్లు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఉండేది కాదని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఎక్కడైనా ఇసుక ఉంటే నర్వ మండల కేంద్రంలో ఒకచోట డంప్ చేసి అవసరాన్ని బట్టి ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుకను సరఫరా చేయాలని ఆమె సూచించారు. మండలానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని, ప్రస్తుత పరిస్థితి ఏమిటని ఎంపీడీఓ శ్రీనివాస్ ను ప్రశ్నించగా, మొత్తం 308 ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 130 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, నిర్మాణాలలో మండలం మొత్తం 21 శాతం నమోదు ఉందని ఎంపీడీవో తెలిపారు. మండలంలో దాదాపు 70 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమే కాలేదని చెప్పడంతో అలాంటి వాటిని రద్దు ఇండ్ల నిర్మాణాలు చురుగ్గా కొనసాగుతున్నాయని ఎంపీడీఓ తెలపడంతో మిగతా గ్రామాలలో కూడా లబ్ధిదారులు తొందరగా ఇండ్లు నిర్మించుకునేలా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో రూ.11 లక్షల వ్యయంతో కొనసాగుతున్న భవిత కేంద్ర నిర్మాణ పనులను పరిశీలించారు. ఆ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. యూనిఫామ్ లు అందరికి వచ్చాయా? మధ్యాహ్న భోజనం బాగుంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాగా పాఠశాల అప్ గ్రేడ్ అయినా కూడా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయుల భర్తీ లేదని, 62 మంది విద్యార్థుల సంఖ్యకు కేవలం ముగ్గురే ఉపాధ్యాయులం ఉన్నామని, అందులో ఒక ఉపాధ్యాయిని మెటర్నటీ సెలవులో ఉందని పాఠశాల ఉపాధ్యాయుడు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆమె డిఇఓ తో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణలోనే ఉన్న అంగన్ వాడీ కేంద్రానికి వెళ్లిన కలెక్టర్ కేంద్రంలో చిన్నారులు గర్భిణీలు, బాలింతల వివరాలను తెలుసుకున్నారు. వంటగదిని చూశారు. అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు లేకపోవడం చూసి టీచర్ ను అడిగారు. భవనం చాలా చిన్నగా ఉందని కుర్చీలు రాలేదని, గ్రామ జనాభా, చిన్నారుల సంఖ్య కు అనుగుణంగా గ్రామానికి అదనంగా మరో అంగన్ వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని ఆ టీచర్ కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కేంద్రంలో ఉన్న చిన్నారుల అభ్యాసన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి బట్టు మూర్తి, కాంగ్రెస్ నాయకులు, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలి..

మాజీ ఎమ్మెల్యే ఆల



**దేవరకద్ర ఆగస్టు 28 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి కోరారు. గురువారము నియోజకవర్గ పరిధిలో అన్న సాగర్ గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటర్ లిస్టు లను పరిశీలించండి అభ్యంతరాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లండి అని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. మీ మీ గ్రామాలలో ఎన్నికల సంఘం ఇచ్చే కొత్త ఓటర్ జాబితా ముసాయిదాను గ్రామస్థాయిలోనే బిఆర్ఎస్ శ్రేణులు క్షుణ్ణంగా పరిశీలించి అభ్యంతరాలు ఉంటే మీ మండల అధికారుల దృష్టికి వెంటనే తీసుకుపోవాలి అని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశంతో బీఆర్ఎస్ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఓటర్ జాబితాలో పేరు లేని వారు తమ అభ్యంతరాలను చెప్పుకోవడానికి తక్కువ గడువు విధించడం ఈ అనుమానాలకు బలం అని ఆయన అన్నారు. ఈ రోజు నుంచే గ్రామస్థాయిలో ఓటర్ల జాబితా తయారీ ప్రారంభమవుతుంద ని ఆయన తెలిపారు. ఈనెల 29న జిల్లాస్థాయిలో, 30వ తేదీ నుంచి మండల స్థాయిలో ఎన్నికల సంఘం అధికారులతో రాజకీయ పార్టీల సమావేశాలు జరుగుతాయని ఆయన వివరించారు. ఈ సమావేశాలకు పార్టీ నాయకులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు లేదా పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన తెలిపారు. మీ మీ గ్రామాల్లో ఓటర్ లిస్ట్ లో ఓట్లు ఉన్నాయో లేదో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఓట్లు గల్లంతైనట్లు తేలితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆగస్టు 31వ తేదీలోగా సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో అధికారికంగా అభ్యంతరాలను నమోదు చేయించాలని ఆయన ఆదేశించారు. సెప్టెంబర్ 2న ప్రచురించే తుది జాబితాలో అందరి ఓట్లు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కార్యకర్తలు బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూవుల మనోభావాలు దెబ్బతిసినా కాంగ్రెస్ ఫిషరి చైర్మన్ పై కేసు నమోదు చేయాలి

- హిందూ వాహిని పట్టణ శాఖ



**వనపర్తి టౌన్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):** హిందువుల మనోభావాలు దెబ్బతిసినా చైర్మెన్ మెట్టు సాయి కుమార్ పై కేసు నమోదు చేయాలని హిందూ వాహిని జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్ స్థానిక ఎస్ ఐ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగా వైభవంగా నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలను కొంత మంది రాజకీయ లబ్ధి కోసం, వారి సొంత లాభం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని దేవుళ్ళతో పోల్చుతూ వైట్ షర్ట్, బ్లాక్ పాయింట్, మేడలో ఆకుపచ్చ కండువాతో పాటు కాళ్ళకి బుట్లు తో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైద్రాబాద్ లోని గోషామహల్ నియోజక వర్గం అఘాపుర లో తెలంగాణ రైజింగ్ పేరుతో ఇలాంటి చిత్ర విచిత్ర వేశాధారణతో పోల్చుతూ హిందూవుల మనోభావాలు దెబ్బ తీసేలా చేసిన మెట్టు శ్రీకాంత్ (ఫిషరీ కార్పొరేషన్ చైర్మన్) పై చట్ట పరంగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా యావత్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని హిందూ వాహిని జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.

## గోపాల్ కుటుంబానికి అండగా ఉంటాం..

ఎమ్మెల్యే సతీమణి కవిత..



**దేవరకద్ర ఆగస్టు 28 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని చిన్న రాజమూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కురుమూర్తి దేవస్థానం కమిటీ సభ్యులు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు గోపాల్ కుమారుడు అరుణ్ కుమార్ జూనియర్ ఎలక్ట్రికల్ లైన్మెన్ విధి నిర్వహణలో పనులు చేస్తుండగా ఆకస్మతగా కరెంటు రావడంతో విద్యుత్ ఘాతానికి గురై బుధవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి గురువారము గ్రామానికి వెళ్లి గోపాల్ కుటుంబాన్ని పరామర్శించారు. గోపాల్ కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆమె తెలిపారు. భౌతికకాయనకి పూలమాలసి నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల బలోపేతానికి అధికారులు పర్యవేక్షణ చేయాలి

-విద్యార్థులు 100% హాజరు అయ్యేలా చూడాలి
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్: ఆగస్ట్ 28 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు పాఠశాలల పర్యవేక్షణను కొనసాగించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ విధానం, యుడైస్ నమోదు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్,ముఖ హాజరు, ఎఫ్. ఎల్.ఎన్, ఉన్నతి, ఉల్లాస్, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పాఠశాలలో విద్యార్థుల నమోదు, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాల పంపిణీ,ప్రీ ప్రైమరీ పాఠశాలల ప్రారంభంపై జిల్లా కలెక్టర్ డి.ఈ.ఓ రమేష్ కుమార్ తో కలిసి లు,క్లస్టర్ హెచ్ఎం లతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు మండల విద్యాధికారులు,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ కీలకమని, జిల్లాలో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ నామమాత్రంగా ఉండడం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.ఒక మాసంలో ఎమ్.ఈ.ఓ 20 20 పాఠశాలలు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు 12 పాఠశాలలు పర్యవేక్షణ చేసి,స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ఆన్లైన్లో పొందుపరచాల్సి ఉండగా,జిల్లాలోని కొన్ని మండలాల విద్యాధికారులు,కొందరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు.జిల్లాలో కొనసాగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్,యుడైస్ విద్యార్థుల వివరాల నమోదు ప్రక్రియ ఆశించిన స్థాయిలో లేకపోవడం తో కలెక్టర్ మండల విద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం తాడూరు,పెద్దకొత్తపల్లి మండలాల్లోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులు కొనసాగుతున్నాయని,విద్యార్థుల యుడైస్ నమోదుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో చదువుతున్న 1,28,973 మంది విద్యార్థులకు గాను ఇప్పటివరకు 1,24,888 మంది విద్యార్థుల నమోదు ప్రక్రియను పూర్తి చేయగా 4085 మంది విద్యార్థుల నమోదు ప్రక్రియను ఇంకా చేయాల్సి ఉందని రానున్న వారం రోజుల్లో 100% ఆన్లైన్లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని మండల విద్యాధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు జిల్లాలో 22 పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ విధానం ద్వారా బోధనా పద్ధతులను నిర్వహించేందుకు అభ్యసన బోధన వివరాలతో లాగిన్ అయి విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు చేపట్టిన ఏఐ బోధనా ప్రక్రియలను పర్యవేక్షించకుండా ఎందుకు నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారని,కేవలం 22 పాఠశాలల్లో నిర్వహించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ బోధనా పద్ధతులను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం వీడాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. నాణ్యమైన విద్యను అందించేందుకు మండల విద్యాధికారులు కృషి చేయాలని,పర్యవేక్షణను పెంచి విద్యార్థులకు మెరుగైన విద్య భోజనం వసతులను సమకూర్చేందుకు పర్యవేక్షణాలను మరింతగా పెంచాలని,జిల్లాలో 21 పాఠశాలల్లో నూతనంగా ప్రారంభించనున్న ప్రీ ప్రైమరీ తరగతులను అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసి విద్యార్థులను ఆకర్షించేస్థాయిలో ఏర్పాటు చేయాలని, పాఠశాలల్లో మెరుగైన వసతులు,విద్యా విధానంతో పాటు నాణ్యమైన రుచికరంగా మధ్యాహ్న భోజనాన్ని అందించాలని,కొన్ని పాఠశాలల్లో వారానికి మూడుసార్లు విద్యార్థులకు గుడ్లను అందించడం లేదని,తప్పనిసరిగా మెనూ పాటించేలా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని,ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుతో పాటు ఉపాధ్యాయుల హాజరు 100% ఉండాలని, ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్లు మధ్యాహ్నం వరకు కూడా సంతకాలు చేయడం లేదని, తను పాఠశాలల సందర్శన సందర్భంగా గుర్తించడం జరిగిందని, ప్రతిరోజు ఉ :9 గంటలకు హాజరు రిజిస్టర్లు ఉపాధ్యాయులు తప్పనిసరిగా సంతకాలు చేయాలని,లేకుంటే గైర్హాజరుగా పరిగణించాలని, ఉపాధ్యాయులు సెలవులను ముందస్తుగానే పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని, జిల్లాలోని ప్రభుత్వ విద్యా విధానాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసే ప్రభుత్వ విద్యా విధానాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రతి మాసం చివరి గురువారం విద్యాశాఖ పై సమీక్ష ఉంటుందని, వచ్చే సమీక్ష నాటికి మెరుగైన ఫలితాలు,ఈ సమావేశంలో సూచించిన అంశాలను 100% పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులకు రెండో జత ఏకరూప దుస్తులను వచ్చే నెల మొదటి వారంలోగా అందజేయాలని, ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులకు ఎలాంటి నిధుల కొరత లేదని,నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాలోని అందుబాటులో ఉన్నాయని పనులు పూర్తయిన వెంటనే ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో నోడల్ అధికారి కురుమయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ఏసీ రాజశేఖర్ రావు, సెక్టోరల్ అధికారులు నూరుద్దీన్, శోభారాణి మురళీధర్ రెడ్డి, టెక్స్ట్ బుక్ మేనేజర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## అడివిలో గొర్రెల కాపరులతో పూజలందుకుంటున్న విఘ్నేశ్వరుడు

సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న దృశ్యం

**నర్వ ఆగస్టు 28 ప్రజాజ్యోతి** హిందూ బంధువులు అంటే ఇలా ఉండాలి ఎక్కడైతే నేమి తన అనుకున్న దృఢ సంకల్పం నెరవేరాలంటే,, తను అపార భక్తితో తన గొర్రెల ను కాపరులు కాపలా కాస్తూనే అడవిలోనే చిన్నపాటి గణేష్ మండపం ఏర్పాటు చేసుకుని మండపంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని నిత్య పూజలతో తమ భక్తిని చాటుకుంటున్నారు, ఇలా నిరక్షరాసులైనప్పటికీ కూడా తమ దేవుడి వ్యక్తిని చాటుకోవడం పై



అందరూ ఆ గొర్రెల కాపరుల కు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు

## సి.పి.ఎమ్ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు నివాళులుజి



**నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 28 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అమర వీరులకు నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ సీనియర్ నాయకులు అబ్దుల్లా ఖాన్, యాదయ్య జిల్లా కమిటీ సభ్యులు పొదిలి రామయ్య,గుంపలి అశోక్, అంతటి కాశాన్న, నాగపూర్ మధు, వెంకటేష్, నాగరాజు, అంజనేయులు, లింగమయ,కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలకపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

-కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే





**నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 28 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తెలకపల్లి మండలంలో పలువురు పార్టీని వీడి ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో తెలకపల్లి మండల పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ తాళ్లపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాములు, మాజీ ఉప సర్పంచ్ బసవయ్య, రాజేందర్ రెడ్డి, గోపాల్, శంకర్, మల్లయ్య,రమేష్, నడిగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి సుధాకర్ రెడ్డి,వెంకయ్య,చోటే మియా, ఈదన్న, నిరంజన్, గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన డైరెక్టర్ అచ్యుతా రెడ్డి, లక్నారం గ్రామానికి చెందిన డైరెక్టర్ శ్రీను గౌడ్ తో పాటు అనుచరులు, ముఖ్య కార్యకర్తలు ఉన్నారు.పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్య మరియు ఎమ్మెల్సీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఇట్టి కార్యక్రమంలో తెలకపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

# అదనపు గదులను త్వరగా పూర్తి చేయాలి

-డి ఈ ఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్టు 28ప్రజా జ్యోతి** ఎంపీ నిధులతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు.నాగర్ కర్నూల్ మండల పరిధిలోని దేశిటిక్యాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ గురువారం మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు సమస్యలను డి.ఈ.ఓ స్వయంగా పరిశీలించి,పాఠశాల విద్యార్థులతో అక్షరాలు,పదాలు చదివించి అనంతరం 7వ, తరగతి తరగతులను సందర్శించి,పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారిని పరీక్షించి స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్. మల్లు రవి నిధులతో కోటి రూపాయలతో నిర్మిస్తున్న



అదనపు తరగతి గదులను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించి తరగతిగదుల నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు.

# వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

-అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 28 ప్రజా జ్యోతి** రామగిరి – రఘుపతి పేట వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేసి,పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని,అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తెలకపల్లి మండల పరిధిలోని రామగిరి-రఘుపతిపేట రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీటిని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించి,ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీగా కురుస్తున్న వర్షాలకు కతెలకపల్లి మండలం రామగిరి,కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామాలకు వెళ్లే రోడ్డుపై వరద నీరు చేయడంతో ప్రజల రాకపోకలను పూర్తిగా నిరోధించి 24 గంటలు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు నేపథ్యంలో నిర్లక్ష్యం చూపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,వర్షాల కారణంగా నీట మునిగే ప్రదేశాలు, వంతెనలు, వాగులు, చెరువుల వంటి ప్రదేశాలను అధికారులు పరిశీలించాలని, నీటిమునిగే ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. మండల, గ్రామ



స్థాయి అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే ప్రతి సమాచారం పై వెంటనే స్పందించాలని, సహాయక చర్యలకు తహసీల్దార్లు, ఎమర్జెన్సీ టీమ్ లను సిద్ధంగా ఉంచాలన్నారు. వాతావరణశాఖ ఇస్తున్న సమాచారం ప్రకారం ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకీర్ అలీ,ఎంపీడీవో శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# దామరగిద్ద స్టేషన్ ను సందర్శించిన లీగల్ సర్వీసెస్ యూనిట్

- న్యాయ అవగాహన సదస్సులతో ప్రజల్లో చైతన్యం బాగా పెరిగింది

- ఎస్ఐ రాజు

**దామరగిద్ద ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండల కేంద్రంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆదేశానుసారం లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ యొక్క క్యాలెండర్ కార్యక్రమంలో భాగంగా గురువారం దామరగిద్ద పోలీస్ స్టేషన్ ను చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ కోర్టు లైసన్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధానికి తీసుకుంటున్న చర్యల గురించి బాల కార్మిక వ్యవస్థ గురించి ఈ మధ్యకాలంలో స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలలో ఏవైనా సంఘటనలు జరిగిన విషయాల గురించి చర్చించడం జరిగిందని




ఎస్ రాజు తెలిపారు. ఆయా గ్రామాలలో బాల్యవివాహాలు తగ్గినయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చేపడుతున్న న్యాయ అవగాహన సదస్సులతో ప్రజల్లో చైతన్యం బాగా పెరిగిందని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో సీఐ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ కోర్టు లైసన్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## వాడవాడలా చవితి సంబరాలు...



**వెల్దండ (ప్రజా జ్యోతి) ఆగస్టు 28:** చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఉత్సాహంగా నిర్వహించే హిందూ పండుగల్లో ముఖ్యమైన వినాయక చవితిని, వెల్దండ మండలం, పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక విగ్రహ ప్రతిష్టాపనతో అంగరంగ వైభవంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించి, రెండవ రోజు పూజను ధ్యాప రాఘవరెడ్డి కుటుంబం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు గ్రామ పెద్దలు భజన బృందం యువశక్తి యువజన సంఘం సభ్యులు తదితరు పాల్గొన్నారు.

## ఆనాటి విద్యుత్తు ఉద్యమ పోరాట ఫలితమే రైతులకు ఉచిత విద్యుత్తు

- సీపీఎం జిల్లా నాయకులు గోపాల్ సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్



**దామరగిద్ద ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** విద్యుత్తు పోరాటంలో అసువులుబాసిన సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం దామరగిద్ద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అమరవీరులకు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు గోపాల్ సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో విద్యుత్తు ప్రైవేట్ కరణ చేసి వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి అధిక కరెంటు బిల్లులు వసూలు చేస్తుంటే విద్యుత్తు ప్రైవేటుకరణ ఆపాలని కోరుతూ నిరసన చేపట్టిన సీపీఎం వామపక్ష పార్టీల ర్యాలీ మీద విచక్షణ రహితంగా కాల్పులు జరిపితే ముగ్గురు వీరులు అమరులయ్యారని అనేకమందికి గాయాలయ్యాయని అన్నారు. ఆ పోరాట ఫలితమే నేటికి రైతులకు ఉచిత విద్యుత్తు పథకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మహేష్ కుమార్ గౌడ్ జోషి శివకుమార్ మోహన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కి వినతి పత్రం- బిజెపి నాయకులు...



**వెల్దండ ( ప్రజా జ్యోతి ) ఆగస్టు 28 :** వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో పంటల సాగుకు సరిపడా యూరియాను రైతులకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయింది. ఇప్పటికైనా రైతులకు సకాలంలో యూరియా బస్తాలను అందించాలని వెల్దండ మండల తాసిల్దార్ కార్తీక్ కుమార్ కి బిజెపి శ్రేణులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాదగిరి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, పెద్దాపూర్ బూతు అధ్యక్షులు రామ్ రెడ్డి, కొట్ర బూతు అధ్యక్షుడు భూత్కూరి పరమేష్, ఆచారి మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు మట్టా పరమేష్ గౌడ్, మండల నాయకుడు మొట్ట విష్ణు గౌడ్, జంగయ్య యాదవ్, జూలూరు బాలస్వామి, కుడుముల శశిధర్ రెడ్డి, పబ్బు చక్రవర్తి గౌడ్, దుర్గాపురం యాదయ్య, కొమ్మ గోని సుబ్బయ్య గౌడ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అంకితభావంతో పని చేయాలి

**:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు28:**పాఠశాలల నిర్వహణలో అధికారులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో పాఠశాలలలో నోట్, వర్క్,పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ ల పంపిణీ, ఉపాధ్యాయ, విద్యార్థుల ముఖ హాజరు, అపార్ ఐడి, ఎఫ్ఎల్ఎన్, పాఠశాలల సందర్శన తదితర అంశాలను ఆన్ లైన్ లో పొందుపరిచిన వివరాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలకు తీసుకోవలసిన మెళుకువలు గుర్తించాలన్నారు .సమాజాన్ని మార్చాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ మరమ్మతు పనులు చేయించడం జరుగుతుందని తెలిపారు.చిన్న చిన్న సమస్యలను అధిగమిస్తూ విద్యార్థుల బోధన పట్ల మనసుపెట్టి పనిచేయాలని కలెక్టర్ సూచించారు.వివిధ కారణాలతో కాలయాపన చేయకుండా విధుల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ విధానాన్ని సక్రమంగా నిర్వహించాలని, తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్ సబ్జెక్టులపై విద్యార్థులకు పట్టు సాధించే విధంగా, విద్యా ప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలలను తప్పనిసరిగా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.విధి నిర్వహణలో భాగంగా చేస్తున్న కార్యక్రమాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నెల నెలా నిర్వహించే సమీక్షా సమావేశపు మినిట్స్ రాసుకోవాలన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, సమస్యలు ఎంత వరకు పరిష్కారం అయ్యాయనే వివరాలతో సమావేశానికి రావాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ముఖ హాజరును తప్పనిసరిగా పాటించాలని, ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, జిల్లా విద్యాధికారి గోవింద రాజులు పాల్గొన్నారు.

# మద్దూర్ లో ఫెర్టిలైజర్స్ షాపులపై స్టేట్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీలు

**మద్దూర్ లో 300 మంది రైతులకు యూరియా పంపిణీ**



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు28:**నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో దమగ్నాపూర్ పిఎసిఎస్ వద్ద యూరియా అందుబాటులో లేనట్లు కొన్ని సందేశాలు సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్నాయి.దీనికి సంబంధించిన వాస్తవాలు ఇలా ఉన్నాయి గురువారం రోజు పిఎసిఎస్ దమగ్నాపూర్ బ్యాంకు వద్ద సుమారు 360 మంది రైతులు యూరియా కోసం తరలి వచ్చారు.మొత్తం 600 సంచులు పిఎసిఎస్ వద్ద అందుబాటులో ఉండగా,అందులో 300 మంది రైతులకు తలా 2 సంచులు చొప్పున పంపిణీ చేయబడింది. మిగతా 60 మంది రైతులకు టోకెన్లు జారీ చేసి, రేపటికి కొత్త స్టాక్ వచ్చిన వెంటనే పంపిణీ చేయబడుతుంది. ప్రస్తుతం పిఎసిఎస్ వద్ద రైతులు ఎవరూ ఎదురు చూడడం లేదు.నిన్న పండుగ కారణంగా పంపిణీ చేయలేకపోవడం వల్ల ఈ రోజు రైతులు ఎక్కువగా చేరారు. రైతులు వదంతులను నమ్మవద్దని, యూరియా పంపిణీ సక్రమంగా మరియు పారదర్శకంగా కొనసాగుతున్నదని స్పష్టీకరిస్తున్నాము.అలాగే, గురువారం రోజు స్టేట్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు హైదరాబాద్ యూనిట్ నుండి రవీందర్ మందుల (ఇన్స్పెక్టర్),జె.రాజశేఖర్ (తహసీల్దార్) మద్దూరు మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రాఘవేంద్ర ఫెర్టిలైజర్స్,మద్దూరు షాప్ లో 14 సంచుల యూరియా పాస్ మెషిన్ రికార్డుకు, నిల్వ స్టాక్కు తేడా ఉన్నట్లు గుర్తించి, రూ.3,731/- విలువైన స్టాక్ను సీజ్ చేసి 6(ఎ) కేసు బుక్ చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు.

## భారీ వర్షాలు కళ తప్పిన గణపతి మండపాలు



**చిన్నంబావి మండలం ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** వనపర్తి జిల్లా వ్యాప్తంగా నిన్న ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం సందర్భంగా. చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో పలుచోట్ల గణపతి మండపాలు కొన్ని చోట్ల ముందుగానే నిర్మించిన మరికొన్ని చోట్ల నిర్మాణం పనులు నిన్ననే మొదలయ్యాయి ఈ రోజంతా కుంభ వృష్టిగా కురుస్తున్న వర్షం లో కూడా తడుస్తూ మండపాలు నిర్మాణాలు పూర్తి చేశారు. అయినప్పటికీ భారీ వర్షం నేపథ్యంలో మండపాల వద్ద సందడి తగ్గిపోయే అవకాశం ఉంది ఘనంగా ప్రతిష్టాపన చేసి పూజలు నిర్వహించే వీలు లేకుండా సమయానికి వర్షం ఊపందుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీనితో భక్తులు అసంతృప్తికి లోనవుతున్నారు మరొక వైపు మిర్చి ఉల్లి నార్లు చేనులో నాటడానికి సిద్ధంగా ఉన్న కానీ వర్షానికి చాలా మంది రైతుల దుక్కి ఇంకా సిద్ధం చెయ్యని కారణంగా మొక్కజొన్న ఉల్లి మిర్చి వేర్లు కుళ్ళిపోయే అవకాశం ఉంది ఇలాగే కొనసాగితే తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కోవలసిన పరిస్థితి వస్తుంది.

## మృతిని కుటుంబానికి మేఘున్న చేయూత



**పెబ్బేరు ఆగస్టు 28(ప్రజా జ్యోతి)బీ పెబ్బేరు మండలం** శాఖాపూర్ గ్రామానికి చెందిన పింజరి చాంద్ బాషా(60) అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కావలి గోవింద్ వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి 5000రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు పంపారు ఎమ్మెల్యే ఆదేశాలమేరకు ఆర్థిక సహాయాన్ని శాఖాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,న్యాయవాది, కావలి గోవింద్ కార్యకర్తలు,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జక్కుల శ్రీనివాసులు, ఉప్పరి కృష్ణయ్య, గొల్ల రామకృష్ణ, పుట్ట ఉషన్, గువ్వల మాసన్న, కంకలి కేశవులు, జక్కుల ఆంజనేయులు, మిషన్ వెంకటయ్య, కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో 5వేల రూపాయలను కుటుంబాల సభ్యులకు అందజేశారు.

## హైదరాబాద్-ఢిల్లీ మధ్య ముఖ్యమంత్రిని కాంగ్రెస్ అధిష్టానం ఫుట్‌బాల్‌లా తిప్పేస్తోంది

**హైదరాబాద్ :** ఢిల్లీ మధ్య ముఖ్యమంత్రిని ఫుట్‌బాల్‌లా తిప్పేస్తోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇది కొత్త విషయం కాదు. గతంలో ఆంధ్రప్రదేశ్, ఇప్పుడు తెలంగాణ ? రెండింటిలోనూ ముఖ్యమం త్రులను ఫుట్‌బాల్‌లా ఆడుకోవడం తరచుగా చూసిన సంగతే.ప్రస్తుతం ఈ ముఖ్యమం త్రి కూడా అదే పరిస్థితికి లోనై హైదరాబాద్ ? ఢిల్లీ కి చక్కర్లు కొడుతూ, రాజకీయంగా నలిగిపోతున్నారు.ఇది కాంగ్రెస్‌లోని అంతర్గత విభజనకు, రేవంత్ రెడ్డి పరిస్థితికి నిదర్శనం. కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డిని బీహార్ ఎన్నికల్లో ఉపయోగిం చుకోవాలని, తెలంగాణ నుంచి "బీహార్ ట్యాక్స్" వసూలు చేయాలని చూస్తోంది. ఆయనను ఒక పావులా తిప్పుతూ వ్యవహరిస్తున్నారు.ఒకవైపున ప్రకృతి వైపరీత్యం కారణంగా ఆస్తి, ప్రాణ నష్టాలు ఎదురవుతున్న సమయంలో కాంగ్రెస్ నేతలు మాత్రం ఓటు చోరీ గురించి కొత్తగా మాట్లాడుతున్నారు. కానీ అసలు ఓటు చోరీ ఎవరు చేస్తున్నారో ప్రజలకు బాగా తెలుసు.కొత్తగా పిసిసిఐ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్ ఎప్పుడూ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేని నాయకుడు. ఒకసారి కూడా ధైర్యంగా పోటీ చేయని ఆయనను కేవలం అధిష్టానం నిర్ణయంతో పదవిలోకి తీసుకురావడం జరిగింది.పదవి ఉంది కదా అని పిచ్చి పిచ్చి ప్రేలాపన చేసుకుంటూ, పాదయాత్రల పేరుతో నాటకాలు చేస్తున్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పిసిసిఐ అధ్యక్షులుగా పనిచేసిన అనేక మంది నాయకుల రాజకీయ జీవితం ఖతం అయింది. వారు కాంగ్రెస్‌ను వదిలి వేరే పార్టీలకు వెళ్లి అక్కడక్కడ బ్రతికే ప్రయత్నం చేసిన సందర్భాలు రాష్ట్ర చరిత్రలో ఎన్నో ఉన్నాయి.నాలుగు పార్టీలు మార్చి వచ్చినవారు ముఖ్యమంత్రి అవుతాడు. సస్పెండ్ అయినవాడిని మళ్లీ తీసుకుంటే, అతనే సిఎల్పి లీడర్ అవుతారు. ఈ విధంగానే కాంగ్రెస్ పార్టీ నడుస్తోంది.

# అధ్వానంగా రాయికోడు కాట్రపల్లి రోడ్డు

**నరకయాతన అనుభవిస్తున్నవాహనదారులు**

**పట్టించుకోని పాలకులు**

**ఆగస్టు26( ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామము నుండి మక్తల్ మండలం కాట్రేపల్లి వరకు మూడు కిలోమీటర్ల మెటల్ రోడ్డు అధ్వానంగా గుంతల మయంగా మారడంతో నిత్యం వాహనదారులకు నరకయాతన అనుభవిస్తున్నారు, ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఈ రోడ్డు పరిస్థితి మాత్రమే ఎవరికీ పట్టనట్టుగా పాలకుల కు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు పాలకులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, నర్వ మండల కేంద్రము నుండి రాయికోడు వరకు బీటీ రోడ్డు ఉన్నప్పటికీ, అక్కడినుండి మక్తల్ మండలం కాట్రేపల్లి వరకు మట్టిలోడు ఉండడంతో వర్షాలకు కోతలు పడే గుంతల మాయంగా మారింది, గత ప్రభుత్వ పాలకులకు ఎన్నో మార్లు ఈ రోడ్డు విషయంపై ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు వచ్చి, సర్వేలు చేయడమే తప్ప, ఆ గుంతలు ఇంత మట్టి వేయడం కూడ జరగడం లేదని ఆ గ్రామాల రైతులు ప్రజలు ఆపోతున్నారు, మక్తల్ నియోజకవర్గం నుండి అతి సమీప రహదారి అవుతుందని మండల ప్రజలు కాబోతున్నారు, ఈ రోడ్డు వెంబడి రాయికోడు గ్రామ రైతులు, నిత్యం వ్యవసాయ పనుల నిమిత్తం కాట్రేపల్లి నుంచి వరకు,



వ్యవసాయ పనులపై వెళ్తుండేవారు, నిత్యం ఈ రైతులు నరకయాతన అనుభవిస్తూ రోడ్డు వెంబడి వెళ్లి వ్యవసాయ పనులు చేసుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, తక్షణమే సంబంధిత అధికారులు మంత్రివర్యులు ప్రస్తుతం రోడ్డు మరమ్మత్తులను పనులకు ప్రత్యేక నిధులు కేటాయించి చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు, గ్రామానికి చెందిన మ్యాతరి చెన్నయ్య, అనే రైతు తోపాటు ఆయా గ్రామాలకు చెందిన 80 మంది రైతుల పొలాలు ఈ రోడ్డు వెంబడి ఉన్నాయని ఆయన తెలిపారు, ఇంతవరకు ఎన్నో మార్లు రోడ్డు మరమ్మత్తుల విషయంపై ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు

# రేవంత్‌ను ఆడేసుకుంటున్న బీఆర్ఎస్

**హైదరాబాద్ :** బీహార్ రాష్ట్రంలో త్వరలో శాసనసభకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలవడం ఇండియా కూటమికి అత్యంత ఆవశ్యకంగా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యగా మారింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో ఆ పార్టీ విజయం సాధిస్తామనే ధీమా లో ఉండేది. కానీ ఆ పార్టీ ఊహించిన ఫలితం రాకుండా పోయింది. దీంతో అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ బిజెపిని లక్ష్యంగా చేసుకొని విమర్శలను మొదలు పెట్టింది. ఓటు చోరీ అనే అస్త్రాన్ని ప్రయోగించింది. రాహుల్ గాంధీ అయితే ఏకంగా బీహార్ లో ప్రధానమంత్రిని లక్ష్యంగా చేసుకొని వినూత్నంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ముందు వరుసలో ఉంటున్నారు. రాహుల్ గాంధీ అయితే ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి ఓట్ల చోరీకి పాల్పడ్డ వ్యక్తి అంటూ విమర్శిస్తున్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ పిలుపుమేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ వెళ్లారు. రాహుల్ గాంధీ చేపడుతున్న ఓటు అధికారి ర్యాలీలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో తాము చేపట్టిన కుల గణన గురించి.. మహిళలకు ఉచితంగా కల్పిస్తున్న ఫ్రీ బస్సు గురించి.. అన్నదాతలకు చేసిన రుణాల మాఫీ గురించి రేవంత్ వివరించారు.. బీహార్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని రేవంత్ వివరించారు. రేవంత్ కు హిందీ మీద పట్టు ఎక్కువ కాబట్టి బీహార్ ప్రజలకు అర్థమయ్యే విధంగా మాట్లాడారు.. రాహుల్, ప్రియాంక తో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.. ఇది సహజంగానే తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు ఉత్సాహాన్ని కలిగించింది. కొంతకాలంగా రేవంత్ ను రాహుల్ దూరం పెడుతున్నారనే విమర్శలకు సరైన సమాధానం లభించినట్లయిందని కాంగ్రెస్ శ్రేణులు భావించాయి. వారి ఆనందాన్ని దూరం చేశారు జన్ సూరజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్.ప్రశాంత్ కిషోర్ బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఆయన గతంలో ఎన్నికల వ్యూహకర్తగా ఉండేవాడు. ఆ తర్వాత రాజకీయ నాయకుడిగా మారిపోయారు. ఒక పార్టీని కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుత బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్ బీహార్ ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ తరపున చేస్తున్న నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ స్పందించారు.." అసలు రేవంత్ రెడ్డి ఎవరు? ఆయనకు బీహార్ రాష్ట్రంలో ఏం పని? ఎన్నికల జరుగుతున్న సమయంలో బీహార్ ప్రజలను అవమానించేలా మాట్లాడారు.. ఇప్పుడు ఆయన బీహార్ రాష్ట్రానికి వచ్చి ఓట్లు అడుగుతున్నారు. ఒకవేళ రేవంత్ గనుక గ్రామాల్లోకి వచ్చి ఉంటే కర్రలు తీసుకొని తరిమే వాళ్ళు. బీహార్ రాష్ట్రాన్ని అవమానించడం కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి కూడా అలవాటే. ఇది రాహుల్ గాంధీ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తోందని" ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు. అయితే ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్.. భారత రాష్ట్ర సమితి నాయకులను ఉద్దేశించి విమర్శలు చేస్తున్న క్రమంలో బీహార్ ప్రస్తావన వచ్చింది. కెసిఆర్ పూర్వీకులు బీహార్ నుంచి వచ్చిన వారిని.. బీహార్ వారి మనస్తత్వం దోపిడీ చేసే వ్యక్తుల మాదిరిగా ఉంటుందని రేవంత్ వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ ఉటంకించారు.. ప్రశాంత్ కిషోర్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం విపరీతంగా సర్కులేట్ చేస్తోంది..

# నేడు వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన చెరువులను పరిశీలన





జిల్లా ఎస్పీ డి.జానకీ

**మహబూబ్ నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఆగస్టు 28.** వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన హన్వాడ మండలం చిన్నదర్ పల్లి చెరువు. మహబూబ్‌నగర్ రూరల్ పరిధిలోని పాలకొండ చెరువు భద్రతా ఏర్పాట్లను గురువారం నాడు ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విగ్రహాల తరలింపు మార్గాలు ట్రాఫిక్ నియంత్రణ చెరువుల వద్ద లైటింగ్ బారికేడింగ్ రెస్క్యూ బృందాల ఏర్పాటు వంటి అంశాలను ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ సమగ్రంగా చర్యలు తీసుకుంటోంది. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసాము. నిమజ్జనం ప్రదేశాల వద్ద సీసీ కెమెరాలు, షెడ్యూల్ ప్రకారం డిప్లాయ్ చేసిన ఫోర్స్, అలాగే రెస్క్యూ టీమ్స్ సిద్ధంగా ఉన్నాయి. ప్రజలు శాంతియుతంగా క్రమశిక్షణతో నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని పోలీసులకు సహకరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు. హన్వాడ ఎస్సై వెంకటేశ్. రూరల్ ఎస్సై విజయ్ కుమార్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు దృష్ట ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**జగిత్యాల :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామ ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంతో పాటు అనసీతారం వద్ద గల వాగును, ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని,రాయపట్నం బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుంది కావున నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి ప్రవాహాని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు,కాలువలు,కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు.విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని సూచించారు.అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు రాకూడదని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిం చారు. పోలీస్,రెవెన్యూ,మున్సిపల్, అధికారులు, సిబ్బంది ఎల్ల ప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు



ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని ఎస్పీ సూచించారుఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎవరు ఆందోళన చెందవద్దు

ప్రతి రైతుకు యూరియా అందజేస్తాం

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మిడ్జిల్ మండలం లో జడ్.పి. ఉన్నత పాఠశాల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా యూరియా పంపిణీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలో వ్యవసాయ పంటలను పండిస్తున్న ప్రతి రైతుకు యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా యూరియా సరఫరాను కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. యూరియా స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులందరికీ యూరియా బస్తాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అపోహలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. గురువారం వర్షం తగ్గుముఖం పట్టడం వల్ల ఒకేసారి రైతులందరూ కార్యాలయానికి చేరుకున్నారని, యూరియా బస్తాలు రోజులలో యూరియా ర్యాక్ ల స్టాక్ సరఫరా ననుసరించి యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం మిడ్జిల్ మండల కేంద్రంలో జడ్.పి. ఉన్నత పాఠశాల ను తనిఖీ చేశారు. పాఠశాల ప్రహరీ లోపల ఆవరణలో చెత్త చెదారం చూసి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణ లో చెత్త ను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శి ని కలెక్టర్ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. డైనింగ్ రూం పరిశీలించారు. డైనింగ్ రూం లో ఫర్నిచర్ ఉండడం చూసి వెంటనే తొలగించి డైనింగ్ రూం ను ఉపయోగించుకోవాలని ఆదేశించారు. పాఠశాల లో అదనపు టాయిలెట్ లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపించాలని పరిశీలించి తగు చర్య తీసుకుంటామని తెలిపారు. మిడ్జిల్ మండలం వాడియాల స్టేజి సమీపంలో టి.ఆర్.ఆర్.ఫంక్షన్ హాల్ లో మండల విద్యా వనరుల కేంద్రం ద్వారా ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి మేళా ను కలెక్టర్ సందర్శించారు. మేళాలో మండలం లోని 28 పాఠశాలలు పాల్గొని ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్ట్ లకు సంబంధించి టి.ఎల్. ఎం బోధనాభ్యాసన సామాగ్రి ప్రదర్శన ను తిలకించి అభినందించారు. ప్రతి పాఠశాలలో టి.ఎల్. ఎం ద్వారా విద్యార్థులకు అర్థం అయ్యే రీతి లో బోధన గావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ గీతాంజలి, తహశీల్దార్ పులి రాజు, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీఈవో బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి రోడ్డు వేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన గ్రామస్తులు..



**దేవరకద్ర ఆగస్టు 28 ప్రజాజ్యోతి** నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని వెంకటగిరి వెంకంపల్లి మధ్యలో మట్టి రోడ్డు వేయాలని కోరుతూ గురువారము గ్రామస్తులు తాహ సిల్దార్ సుందరజ్ కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఆ రెండు గ్రామాల మధ్యలో రైల్వే అండర్ బ్రిడ్జిపనులు జరుగుతున్నందుకు వెంకంపల్లి వద్ద రైల్వే గేట్ మూసి వేయడం జరిగింది. దానివలన రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నదని గ్రామస్తులు తెలిపారు. ఊరిలో నుంచి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా ఉండడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రజలు తెలిపారు. అందుకు అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే మట్టిరోడు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## గణనాథున్ని దర్శించుకున్న పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు.





**పెబ్బేరు ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 11, 4వ వార్డుల వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి, ఉత్సవ కమిటి నిర్వాహకులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి విజయపథంలో నడిపించే,విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని గణేష్ ఉత్సవ కమిటి నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వెంకటరమణ, యుగంధర్ రెడ్డి బుర్రమోని రాములు యాదవ్ వడ్డే అంజి, రణధీర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు, కాటమోని వెంకటయ్య గౌడ్ టౌన్ ఉపాధ్యక్షులు రజక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు మండలంలో 35 ఫీట్ల గణపతి విగ్రహం ఏర్పాటు

మద్దూర్ లో మరో చిన్న ఖైరతాబాద్ వినాయకుడు

వివిధ గ్రామాల నుండి వినాయకుని దర్శించుకోవడానికి వస్తున్న జనాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు28:** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల మున్సిపాలిటీ కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా బాల హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 35 ఫీట్ల గణపతిని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు తలారి సాయిలు మాట్లాడుతూ మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో పాత బస్టాండ్ నందు బాల హనుమాన్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 35 ఫీట్ల గణపతినీ సీఎం నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలో మద్దూర్ నందు మరో ఖైరతాబాద్ వినాయకుడు పోలుస్తూ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం ఏర్పాటు చేయబడ్డ వినాయకుడు కలియుగ 10 వ విశ్వరూపుడైనా శ్రీకృష్ణ తన రూపాన్ని మార్చుకొని గణేష్ నిగా అవతారం ఎత్తిన రూపమని తెలిపారు.ఈ గణేష్ మండపం దగ్గర ప్రతిరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని మరియు సనాతనా ధర్మంతో కూడిన సాంస్కృతిక అంశాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు భరత్, సూర్య కిరణ్, విజయ్ కుమార్, కృష్ణ, గణేష్, హరీష్, భాస్కర్, వెంకటేష్, వెంకటేశ్వర రెడ్డి, నర్సిములు, నిఖిల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ఓటర్లు సరిచూసుకోవాలి

పంచాయతీ కార్యదర్శి బుచ్చారెడ్డి



**నర్వ ఆగస్టు 28(ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండలం కేంద్రంతోపాటు ఆ గ్రామాలలో ఉన్న గ్రామ పంచాయతీల వద్ద వార్డులకు సంబంధించిన ఓటరు జాబితా ను పంచాయతీ కార్యదర్శులు గోడలకు అతికించామని సరి చూసుకోవాలని తెలిపారు, వాటిలో ఏమైనా తప్పులు ఉండయా లేదా వార్డులు సక్రమంగా ఉన్నాయా లేదా అని సవరణ నిమిత్తం చూసుకోవాలని ఓటర్లకు తెలిపారు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి మన గ్రామ పంచాయితీ పోలింగ్ స్టేషన్ వివరాలు మరియు ఓటర్ల జాబితా వార్డుల వారీగా పబ్లిష్ చేయడం జరిగింది దయచేసి మీ మీ వార్డులు కరెక్ట్ గా ఉన్నాయా లేవా చూసుకుని పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి తెలిపారు ఈరోజు(28/08/25) రేపు29/08/25 ఎల్లుండి 30/08/25 లోపు ఏమైనా సవరణలు ఉంటే రాతపూర్వకంగా తెలియజేయగలరు

# రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలి





-అధికారుల సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 28ప్రజా జ్యోతి** రైతులకు రెండు రోజుల్లో యూరియా సరఫరా చేయాలని ఆబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ భవనంలో రాష్ట్ర అబ్కారిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన అధికారులతో యూరియాపై నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో సమావేశంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఎక్కడెక్కడ యూరియా సమస్య ఉంది, సమస్య ఎందుకు వస్తుంది, ఇంకా ఎంత యూరియా అయితే సరిపోతుంది తదితర అంశాలను మంత్రి కృష్ణారావుకు, అధికారులకు వివరించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గలో రైతుల సంఖ్య ఎక్కువ ఉందని, వ్యవసాయం చేసే రైతులు కూడా ఎక్కువే ఉన్నారని ఈ ఏడాది వర్షాలు ఎక్కువ ఉండటం వల్ల సాగువిస్తీర్ణం కూడా గణనీయంగా పెరిగిందని నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు పత్తి,కందులు, మొక్కజొన్న,మినుములతో పాటు సుమారు 66 వేల ఎకరాల్లో వరసాగు చేస్తున్నందున యూరియ అవసరం చాలా ఉన్నది కావున అధిక మొత్తంలో కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ రెండు రోజుల్లో అధిక మొత్తంలో యూరియా సరఫరా జరుగుతుందని, ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడవద్దని అనవసరంగా ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలో పడవద్దని మంత్రి అన్నారు. ఈ సమీక్షలోఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ, సహకార మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**పెబ్బేరు ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):**మండల పరిధిలోని బునాదిపురం గ్రామంలో విద్యాశాఖ అధికారి జయరాములు గురువారం రోజు పీఎం శ్రీ ప్రాథమికోన్నత పాఠశాల ని ప్రార్థన సమయంలో సందర్శించారు ఈ సందర్భంగా ప్రార్థనలో పాల్గొని మా తర్వాత విద్యార్థులు చక్కగా విద్యాశాఖ అధికారి ప్రశ్నలకు సమాధానాలు చేశారు అనంతరం విద్యార్థుల నోట్ బుక్స్ వర్క్ బుక్స్ మరియు పాఠశాల ఆన్లైన్ వివరాలు అన్నీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ప్రార్థనా సమయంలో ఇంగ్లీష్ రైమ్ చక్కగా చెప్పిన మూడవ తరగతి విద్యార్థిని అంబటి శివానిని అభినందించి విద్యార్థినికి ఒక పెన్ను బహుమతిగా అందించారు అని పాఠశాల ఉపాధ్యాయులు



దయానంద్ మిగతా ఉపాధ్యాయులు తెలియజేశారు.

# నర్వలో భక్తిశ్రద్ధలతో వినాయకుల ప్రతిష్టాపనలు

**నర్వ ఆగస్టు 27.** ప్రజా జ్యోతి నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా బుధవారము ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపాలలో వినాయక విగ్రహాలను, భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో. గణపతి విగ్రహాలను ప్రతిష్టాపనలు చేశారు, ఈ సందర్భంగా నర్వ మండల కేంద్రంలోని రామాలయం గుడి వద్ద ఆర్యన్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో



భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, కర్రెమ్మ గుడి వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, గజాలమ్మ కాలనీలో , వెంకటేశ్వర దేవాలయం వద్ద, శివాలయం గుడిలో, బయటి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద, ఈడిగేరిలో , తిలక్ నగర్, కిందికేరి బోయగిర, వాల్మీకి దేవాలయంలో, ఇదేవిధంగా లంకాల, పాత చెడు, ఉందే కోడు, పెద్ద కడుమూరు యామికి రాయికోడు, తదితర గ్రామాలలో వినాయక విగ్రహాలను ప్రత్యేక మండ పాలలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలను ప్రతిష్టాపరులు చేశారు, ఈ పూజా కార్యక్రమాలకు గ్రామములోని ప్రముఖులు పాల్గొన్నారు,

## వినాయక మండపాల వద్ద బాంబ్ డిస్పోజల్ డాగ్ స్క్వాడ్ తనిఖీలు

### ర్యాగింగ్ డ్రగ్స్ సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు

### వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 28.** జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల వద్ద భద్రతా చర్యల భాగంగా బాంబ్ డిస్పోజల్ డాగ్ స్క్వాడ్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య పర్యవేక్షణలో సిబ్బంది మండపాల వద్ద సెక్యూరిటీ పరిశీలనలు జరిపి ప్రజలకు నమ్మకం కల్పించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్ డ్రగ్స్ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాగింగ్‌లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.డ్రగ్స్ వాడకం విక్రయం పూర్తిగా నేరమని సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండి అనుమానాస్పద లింకులు ఫేక్ కాల్స్‌ను నమ్మవద్దని విద్యార్థులకు తెలిపారు. ప్రజల భద్రతా కోసం పోలీసుల కృషి కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ సక్రి. వారి సిబ్బంది కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్వలో భక్తిశ్రద్ధలతో వినాయకుల ప్రతిష్టాపనలు



**నర్వ ఆగస్టు 27.** ప్రజా జ్యోతి నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా బుధవారము ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపాలలో వినాయక విగ్రహాలను, భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో. గణపతి విగ్రహాలను ప్రతిష్టాపనలు చేశారు, ఈ సందర్భంగా నర్వ మండల కేంద్రంలోని రామాలయం గుడి వద్ద ఆర్యన్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, కర్రెమ్మ చేశారు, గజాలమ్మ కాలనీలో , వెంకటేశ్వర దేవాలయం వద్ద, శివాలయం గుడిలో, బయటి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద, ఈడిగేరిలో , తిలక్ నగర్, కిందికేరి బోయగిర, వాల్మీకి దేవాలయంలో, ఇదేవిధంగా లంకాల, పాత చెడు, ఉందే కోడు, పెద్ద కడుమూరు యామికి రాయికోడు, తదితర గ్రామాలలో వినాయక విగ్రహాలను ప్రత్యేక మండ పాలలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలను ప్రతిష్టాపరులు చేశారు, ఈ పూజా కార్యక్రమాలకు గ్రామములోని ప్రముఖులు పాల్గొన్నారు,